# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 19-12-2016**

ఈ నెల 25 నుంచి 2017 మార్చి 27 వరకు జరిగే కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, బ్రహ్మోత్సవములలో పాల్గొనాల్సిందిగా నిర్వాహణ కమిటి సభ్యులు ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావును ఆహ్వానించారు. అసెంబ్లీలోనే సిఎం ఛాంబర్ లో దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందించారు. డిసెంబర్ 25న స్వామివారి కల్యాణం 26న లక్ష బిళ్వార్చనతో పాటు ఫిబ్రవరి 24న మహా శివరాత్రి, మార్చి 27న అగ్నిగుండముల ప్రవేశములు లాంటి కార్యక్రమాలతో జాతర జరుగుతుందిని ముఖ్యమంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఒగ్గు పూజారులు ముఖ్యమంత్రికి ఆశీర్వాదం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, టి. హరీష్ రావు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఆలయ ఇ.వో, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**సిపిఆర్ఓ టు సిఎం**